


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 2 జనవరి 2026 పేజీలు 8


# ఆర్ఎస్ సర్వం సిద్ధం..
# సమాలోచనలో కాంగ్రెస్




- ఏ రిజర్వేషన్‌కు ఎవరు అభ్యర్థి
- ఆర్థిక వనరుల సమీకరణ
- అధ్యక్ష రిజర్వేషన్‌కు అభ్యర్థులు వీరే
- పార్టీ ఏదైనా అధ్యక్షుడు మనవాడే
- పగలు పార్టీ జెండాలు, రాత్రి కుల సమావేశాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టతనివ్వగా ఎన్నికల కమిషన్ ఆ దిశగా చర్యలు చేపట్టింది ముందుగా ఓటర్ లిస్ట్ ల పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు ముసాయిదా ప్రతుల విడుదల అభ్యంతరాల స్వీకరణ అఖిలపక్ష నేతలతో భేటీ తుది జాబితా ప్రకటన వరకు నిర్దేశిత తేదీలను జిల్లా ఎన్నికల అధికారి ప్రకటిస్తూ ఆమేరకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేయడంతో మున్సిపల్స్ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు కూడా పుర పంచాయతీకి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి ప్రధాన రాజకీయ పక్షాలైన అధికార కాంగ్రెస్ విపక్ష బీఆర్ఎస్‌లతో పాటు తమఅదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బిజెపి సిపిఐ సిపిఎం బిఎస్పి తదితర గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలతో పాటు అందరి వాడేగా గెలవాలన్న ఆత్రుతలో ఇండిపెండెంట్ కూడా సిద్ధమవుతున్నారు. బరిలోకి దిగేందుకు అన్ని పార్టీలు వర్గాలు కులాలు, మతాలు తమ తమ ప్రయత్నాలు ప్రారంభించాయి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న నియోజక వర్గ కేంద్రాలైన నాగర్‌కర్నూల్ అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి మున్సిపాలిటీలుగా ఉన్నాయి. ఇందులో అచ్చంపేట మున్సిపాలిటీ కొన్ని కారణాలతో ఆలస్యంగా ఎన్నికలు జరగడంతో మరికొంత కాల పరిమితి మిగిలి ఉంది అయితే దానికి కూడా ఈ ఎన్నికలతో కలిపి నిర్వహించనున్నట్లు తెలిసింది. ఏడాదికాలం గా మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీచేసేందుకు చైర్మన్ పదవి దక్కించుకునేందుకు ఎదురుచూస్తున్న శుభ ఘడియలు రావటంతో మున్సిపాలిటీలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు కొనసాగిస్తుండగా ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి.

మిగతా 2లో

నూతన సంవత్సర వేడుకల వేళ

# విస్తృత డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

## - పట్టుబడ్డ 86 మంది

**పాలమూరు సూర్యన్యూస్:** డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సంద ర్భంగా బుధవారం రాత్రి నుండి ప్రజల ప్రాణ భద్రతను ద ృష్టిలో ఉంచుకొని ఎస్పీడీ జానకి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా విస్త ృత స్థాయిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టామని ఎస్పీడీ జానకి తెలిపారు. వివిధ పోలీస్‌స్టేషన్‌లతో పాటుట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడగా, మొ త్తం 86 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని వెల్లడించారు. వీరిపైచట్టప్రకారం కేసులు నమోదు చేసి, న్యాయ స్థానాలకు హాజరుపరిచే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విధుల నిర్వహణలో అప్రమత్తత, క్రమశిక్షణతో పాటు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.



మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం పొంచి ఉంటుందని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ భద్రతాయుతంగా ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

## - జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్, కరపత్రికలు, స్టిక్కర్‌లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** జనవరి ఒకటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను వనపర్తి జిల్లాలో అత్యంత సవ్యంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా రోడ్డు రవాణా అధికారులతో కలిసి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన గోడ పత్రికలు, కర దీపికలు, స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. జనవరి 1 నుంచి నెల రోజుల పాటు నిర్వహించే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం సవ్యంగా నిర్వహించాలని సూచించారు. రోజుకో కార్యక్రమం చొప్పున ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులు, యువత, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, పాఠశాలల మేనేజ్మెంట్ బస్సు డ్రైవర్లకు రోజుకొక సంఘం వారిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యలకు
# త్వరలోనే పరిష్కారం

## మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** ఉపాధ్యాయులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ, మత్స్య ,క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. గురువారం పిఆర్‌టియుటీఎస్ నారాయణపేట జిల్లాశాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలోని మంత్రి కార్యాలయంలో 2026 నూతన సంవత్సర టేబుల్, వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం పిఅర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రిశ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా కూడా వారే ఉండడం వారు మన జిల్లా పరిషత్ పాఠశా లలో చదువుకోవడం వలన మన ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల వారికి పూర్తిఅవగాహన ఉందని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటిక ప్పుడు ఉపాధ్యాయ సంఘా ల నాయకులతో పిఆర్టియు టిఎస్ టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డితో మాట్లాడుతున్నారని అన్నారు. త్వరలోనే 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కోసము రాష్ట్ర ప్రభుత్వము క ృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా 2003 డీఎస్సీ ద్వారానియామకమైన ఉపాధ్యాయులకు పాతపెన్షన్ వర్తించేలా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని అన్నారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు త్వరలోనే వచ్చేలా, అందరు సంత ృప్తి చెందేలా మంచి ఫిట్మెంట్తో పిఆర్సి

మిగతా 2లో

# ఎస్సీ స్టడీసర్కిల్‌ను ప్రారంభించండి

## - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కు కెవిపిఎస్ వినతి

## - యువతకు జరుగుతున్న అన్యాయంపై మేధావులు దళిత సంఘాలు స్పందించాలి



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీ లో ఉన్న ఎస్సీ స్టడీ సర్కిల్ వెంటనే ప్రారంభించాలని కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఏడాది కాలంగా ఎస్సి స్టడీ సర్కిల్ మూసి వేయడం వల్ల దళిత విద్యార్థులు గ్రూప్-1, గ్రూప్- 2 ఇతర పోటీ పరీక్షలకు, ఉన్నత ఉద్యోగాలకు, చదువులకు శిక్షణ అందక తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత నిరుపేద విద్యార్థులు ప్రైవేటు కోచింగ్ సెంటర్లో డబ్బులు పెట్టి చదవు కోలేని పరిస్థితి ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల బిల్డింగ్ అద్దెకు 30 లక్షలు చేసి, స్టడీ సర్కిల్‌కు డబ్బులు రిలీజ్ చేయకపోవడం చాలా అన్యాయం అన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే జోక్యం చేసుకొని స్టడీ సర్కిల్‌ను ప్రారంభించి దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. బీసీ స్టడీ సర్కిల్‌లు కొనసాగుతున్న ప్పటికీ ఎస్సీ స్టడీ సర్కిళ్లను మాత్రమే ప్రభుత్వం ప్రారంభించకపోవడం చాలా దారుణమని, దళిత విద్యార్థులు యువతకు జరుగుతున్న అన్యాయంపై దళిత సంఘాలు,మేధావులు స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల కురుమయ్య, పట్టణ కార్యదర్శి ఆది విష?వర్ధన్, నాయకులు చెన్నయ్య రామక ృష? ఉన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**పాలమూరు సూర్య న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కవాతు మైదానంలో గురువారం ఎస్పీ డి జానకి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీమాట్లాడుతూ, గత సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలను స్మరించుకుంటూ, నూతన సంవత్సరంలో కూడా పోలీసు అధికారులు సిబ్బంది మరింత క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నిష్పక్షపాతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని గుర్తుంచుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ప్రజల సమస్యలపై సానుకూల ద ృక్పథంతో స్పందించాలని కోరారు. సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా పోలీస్ శాఖకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ జిల్లా ఎస్పీ గారికి హ ృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, గిరిబాబు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయులు అన్నదాన కార్యక్రమం



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ గురుస్వామి అనిల్ గురు స్వామి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగాయి. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని గురుస్వాములు పూజించి అభిలాషించారు. ఆత్మకూర్ సీనియర్ జర్నలిస్టులు జిందే శ్రీనివాసులు, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్, ఆంజనేయులు (లూకాస్) ఆధ్వర్యంలో అన్నదానం(భిక్ష) కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మెకానిక్ శ్రీనివాసులు, కూరగాయల రఘు, ఎస్టీ టి డి శ్రీనివాసులు, దివాకర్, తోట రవి, జిన్నారం శ్రీను, మొబైల్ బాలు, చందు గౌడ్, హర్షవర్ధన్ గౌడ్, పాల బద్రి, పెయింట్స్ నరేష్ రెడ్డి, కన్నె స్వాములు డా. సందీప్ రెడ్డి, విశ్వతేజ, తండూర్ కిషోర్, నాగేష్, సాయిరాఘవ, బోరింగ్ ఎల్లయ్య, అయ్యప్ప మాలాదరులు, శివస్వములు, భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చేలా తన వంతుగా ఉపాధ్యాయుల పక్షాన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల మీద ఎలాంటి స్వప్రయోజనాలు లేకుండా ఉపాధ్యాయుల కోసం పనిచేసే అతిపెద్ద ఏకైక ఉపాధ్యాయ సంఘం పిఅర్‌టియుటిఎస్ సంఘమని అందుకే పిఅర్‌టియు సంఘంఅంటే తమకుప్రత్యేక అభిమానమని అన్నారు. నారాయణపేట జిల్లాలో విద్యాభివ ృద్ధికి పిఆర్టియు సంఘముతో కలిసి పనిచేయడానికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వము పైలెట్‌గా మండలానికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ని ప్రవేశపెట్టబోతుందన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మంత్రితో అన్ని విషయాలు చర్చిస్తూ దయచేసి ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తినకుండా పిఆర్సి. డిఏలు పెండింగ్ బిల్లులు వెంటనే వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా శాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలిపి మొక్క, మెమెంటో అందచే శారు. మంత్రి ఉపాధ్యాయ బృందంకు శుభాకాంక్షలు తెలిపి జిల్లా శాఖను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల శాఖ అధ్య క్షులు గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బాబు, నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం.రఘువీర్, దామర్‌గిద్ద మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఉట్కూరు మండల అధ్య క్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కృష? మండల ప్రధాన కార్యదర్శి అజయ్,మరికల్ మండలం ప్రధాన కార్యదర్శి ముస్తఫా, ధన్వాడ మండలం ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మణ్, నర్వ మండలం అధ్యక్షులు వెంకటేష్,మక్తల్ మండలం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర జిల్లా బాధ్యులు నర్సింహా రెడ్డి, విధుర్ కుమార్, సనత్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, గాయత్రి రమేష్, బాలు రాజు,అనిల్ కుమార్, శివరాజ్, రహీం, వెంకట్ రెడ్డి, మారుతి,, రామ్ కిరణ్, ప్రశాంత్ కుమార్, వరుణ్, వెంకట య్య, కుర్మాయ్య, గురురాజా , అనిత, శ్వేత, రజని, చంద్రకళ, గీత, అశోక్ కుమా ర్, ఆనంద్, తిమ్మప్ప, తీర్మాల రావు, శ్రీనువాసు నాయక్,, చంద్రశేఖర్, రాజశేఖర్, ఆర్ కే. అశోక్, కే. అశోక్, ఆంజనే యులు, నాగరాజు, రఘు వర్మ గౌడ్, తదితరులు పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్ సర్వం సిద్ధం.. సమాలోచనలో కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో అభ్యర్థుల ఎంపిక విషయంలో బిఆర్‌ఎస్ పార్టీ ఓఅడుగు ముందులో ఉందని చెప్పవచ్చు ఇటీవలి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు రావడంతో అదే జోసులో మున్సిపాలిటీలో కూడా అధిక స్థానాలుతో పాటు చైర్మన్ పదవికూడా దక్కించుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపు విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తున్నట్లు తెలిసింది పార్టీలో చాలా కాలంగా ఉన్న వారితోపాటు కొత్త వారికి ఏ మేరకు అవకాశం ఇవ్వవచ్చున్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది ఈ విషయంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు కొంత అవగాహనతో ఉన్నప్పటికీ విషయం మాత్రం గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. ఇక బిఆర్‌ఎస్ విషయానికి వస్తే ఏ వార్డ్ రిజర్వేషన్ ఎలా ఉంటుందో క్లారిటీ లేకపోవడంతో రిజర్వేషన్ ఎలా వచ్చినా అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి వార్డు నుండి ఓసి పిసి ఎస్సి అభ్యర్థులతో ముగ్గురు పేర్లతో ఓ లిస్ట్ సిద్ధం చేసి ఉంచినట్టు తెలిసింది. చైర్మన్ పదవికి సైతం ఇలాగే పేర్లు సిద్ధం చేసి ఉంచినట్లు కూడా సమాచారం. ఆర్థిక వనరుల సమీకరణ కూడా పూర్తయినట్టు తెలిసింది ఆర్థికంగా బలహీనంగా ఉన్న అభ్యర్థుల బాధ్యతలు కూడా పంచుకుంటున్నట్లు చైర్మన్ అయిన వ్యక్తి ఏ మేరకు ఆర్థిక భారం భరించాలని విషయంలో కూడా క్లారిటీతో ఉన్నట్టు తెలిసింది ఇలా ఉండగా కొన్ని వర్గాల వారు పగలు పార్టీ జెండాలు పట్టిన రాత్రి తమ సామాజిక వర్గంతో సిట్టింగ్లు ఏర్పాటు చేసుకొని పార్టీ పరంగా తమ మధ్యలో పోటీ లేకుండా చూసుకునేందుకు చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు సైతం వ్యూహాలు రచిస్తున్నట్లు విశ్వసినీ వర్గాలు వెల్లడించాయి.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

జనవరి 8న కలెక్టరేట్ నుండి ట్యాంక్ బండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి లఘు నాటికలు ఏర్పాటుకు ప్రణాళికలు చేశారు.జనవరి 9వ తేదీన జిల్లాలోని అందరు లారీ డ్రైవర్లకు, 13న ఆటో డ్రైవర్లకు, జనవరి 19న తుఫాన్, ఇతర లైట్ గూడ్స్ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, చికిత్స క్యాంప్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ద్విచక్ర వాహన దారులకు హెల్మెంట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించి అవగాహన సదస్సులు విజయవంతం చేయాలని కలెక్టర్ రోడ్డు రవాణ అధికారిని ఆదేశించారు.జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, వెహికిల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి కాఫీని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం గోవిందహళ్లి గ్రామానికి చెందిన జ్యోతి అజయ్ కుమార్‌కు ఆపరేషన్ నియమిత ఖర్చుల కోసం ఎల్‌ఓసి ని అందజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో గోవింద హళ్లి చుక్క రాములు జి. మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీకి సంబంధించిన 24 వార్డుల యొక్క ముసాయిదా ఓటర్ జాబితాను మున్సిపల్ కార్యాలయంలో మరియు తహసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని, ఓటర్ల జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే వాటికిసంబంధించి పిర్యాదులు మున్సిపల్ కార్యాలయంలో సమర్పిస్తే, వాటిని పరిశీలించి సరి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ వెంకటయ్య, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్ వినోద్ తో పాటు అధికారులు ఉన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీ.జీ.ఓ.) క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీ.జీ.ఓ.)2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. (టీజీఓ) ల ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లా టీజీఓ యూనియన్ కార్యవర్గ సభ్యులతో కలిసి టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివ ృద్ధి లక్ష్యంగా అన్ని శాఖల గెజిటెడ్ అధికారులు పరస్పర సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయం పాటించాలన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు జిల్లా ప్రగతికి ప్రతి అధికారి తన వంతు బాధ్యత నిర్వర్తించాలని కలెక్టర్ కోరారు, టీజీవో సంఘానికి ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కేంద్ర సంఘము ఉపాధ్యక్షులు రామకృష? గౌడ్, టీజీఓ అధ్యక్షులు రాజశేఖర్ రావు , సహాయ అధ్యక్షులు ఖాజా మైనుద్దీన్, సంఘం నాయకులు రాజు, రవీందర్ రెడ్డి, అశోక్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ధరూర్ సర్పంచ్ డీ.ఆర్.విజయ్ కుమార్





**ధరూర్ సూర్యన్యూస్:** మండలకేంద్రంలో శ ృతి వనంలోని ఉపాధి హామీ పథకం పనివారికి మరియు గ్రామ పారిశుద్ధ కార్మికులకు ధరూరు గ్రామ సర్పంచ్ డీ.ఆర్.విజయ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకు మరియు చెట్టు నాటడం జరిగింది ఈ నూతన సంవత్సరం మీ కుటుంబలలో మరియు మీ జీవితాల్లో తెలుగులో నింపాలని ఆశీస్సు మరియు వారి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనసూర్తిగా కోరుకుంటున్నానని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ధరూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు లెక్చలర్స్ కాలేజీ సిబ్బంది సర్పంచ్‌కి శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్స్ రవి, రంగన్న, ఆంజనేయులు, మరియు శ్యామ్, విక్రసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, చిరు, కే. రవి,రఘు జె. రాజు సి. రవి ఎస్. సంజీవ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు





**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని బ్రహ్మ మానసిక దివ్యాంగుల పాఠశాలలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన సంవత్సర కేకు కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు చేయూతనియడం అభినందనీయమని, గత 26 ఏళ్లుగా పాఠశాలను ఏర్పాటు చేసి వారి అభివ ృద్ధికి అన్ని రకాలుగా క ృషి చేస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు గన్నోజు చంద్రశేఖర్, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగ విద్యార్థులకు చదువుతోపాటు, మంచి సంస్కారాన్ని, ఆటపాటలతో విద్యార్థులను అభినందించడం గొప్ప విషయం అని కొనియాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు,జ్ఞాపిక లు అందజేశారు. పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి సునీత,వైస్ ప్రెసిడెంట్ బాలు నాయక్,పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత,సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అయిజ పురపాలక ఎన్నికల దిశగా తొలి అడుగు

### - ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



**ఐజసూర్యన్యూస్:** పురపాలక ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ అయిజ మునిసిపాలిటీలో వేగం పుంజుకుంది. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ పురపాలక సంఘానికి సంబంధించి ఓటర్ల ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితాను మునిసిపల్ కమిషనర్ సిహెచ్. సైదులు అధికారికంగా విడుదల చేశారు. ఈప్రక్రియతో పట్టణంలో ఎన్నికల సందడి ఒక్కసారిగా మొదలైంది. మునిసిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఓటరుకు తమ ఓటు హక్కును సరిచూసుకునే అవకాశం కల్పించడమే ఈ ముసాయిదా జాబితా ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ జాబితాను కేవలం మునిసిపల్ కార్యాలయానికే పరిమితం చేయకుండా, ప్రజలకు సులువుగా అందుబాటులో ఉండేలా తహసీల్దార్ కార్యాలయం మరియు ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రదర్శిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపులు లేదా స్పెల్లింగ్ తప్పులు వంటి ఏవైనా సవరణలు ఉంటే ప్రజలు వెంటనే స్పందించాలని అధికారులు కోరుతున్నారు. అభ్యంతరాలను సమర్పించ డానికి ఈనెల 08-01-2026 వరకు సమయం కేటాయించారు. మునిసిపల్ కార్యాలయంలో ఫిర్యాదులు లేదా దరఖాస్తులు సమర్పిస్తే, వాటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలనా యంత్రాంగం చురుగ్గా పాల్గొంది. మునిసిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, టీపీబీఓ సాత్విక్, సీనియర్ అకౌంటెంట్ ప్రదీప్ చంద్ర లతో పాటు వార్డు అధికారులు మరియు బిల్ కలెక్టర్లు పాల్గొని జాబితా ప్రదర్శనను పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మునిసిపల్ సిబ్బంది ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందని ఈ సందర్భంగా వెల్లడైంది. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఓటర్ల జాబితాలో తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలని అధికారులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నూతన సంవత్సరం-2026 సందర్భంగా నారాయణ ఎట జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోని కానారేన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నూతన సంవత్సరం వేడుకలను కేకు కోసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట పోలీసుశాఖలో ఎన్నో అనుభవాలతో అనుభూతులతో తీపి, చేదు గుర్తులతో 2025వ సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరం అనేది కేవలం తేదీ లో మార్పు మాత్రమే కాదు. అది ఎన్నో అనుభవాలను అనుభూతులతో కూడిన జ్ఞాపకం. జిల్లా పోలీసు నూతన సంవత్సర వేల కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు క ృషి చేయాలని తద్వారా తెలంగాణ పోలీస్‌కు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురా వాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. గత సంవత్సరం జరిగిన అనుభవాలను నెమరు వేసుకుంటూ అందులో పాఠాలు నేర్చుకుని, పనితీరు మెరుగుపరుచుకుని అదుతమైన ఫలితాలు సాధించాలని మన సూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గత సంవత్సరం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినందుకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లా పోలీసు వైవిధ్య ఫలితమైన విధానాలను అనుసరిస్తూ నేరాలను నియంత్రించడంలో సునీషితమైన ద ృష్టి పనితీరుతో ప్రజల మన్ననలను అందుకో వాలని ఆశిస్తున్నాను. గత సంవత్సరం చాలా వరకు నేరాలు తగ్గాయని నేరస్తులకు శిక్ష పడడం జిల్లా నుండి మంచి రిజాల్ట్ వచ్చినాయని అందుకు బాగా పనిచేసిన పోలీస్ అధికారులను ఎస్పీ గారు అభినందించారు. రోజురోజుకు పోలీసు శాఖలో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్నాయి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవడంలో ముందుండే పోలీస్ శాఖ ఈ సంవత్సరం కూడా మరిన్ని శక్తి సామర్థ్యాలను మెరుగుపరుచుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, సైదులు,ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు, డీపీఓ సూపర్డంట్ శంకర్ లాల్, స్టాఫ్, ఎస్బిస్టాఫ్, ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, ఐటీ కోర్ టీమ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బాలసదనం చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న రెవెన్యూ అదనపు కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జిల్లా కేంద్రం లోని బాలసదనంలో నివసిస్తున్న చిన్నారులతో కలిసి రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొ న్నారు. గురువారం నూతన సంవత్సరంలో భాగంగా ఆయన బాల సదనం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లు అందచేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల, బాలల సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బాలల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. వారితో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన అపూర్వ బావి భవిష్యత్ వారికలలు నెరవేరేలా కృషి చేయాలని ప్రోత్సహిం చారు. అనంతరం రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమం లో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ద్వారా సన్నిధి ఆశ్రమ బాల, బాలికలకు నోట్ బుక్ లు, పండ్లు, బ్లాంకెట్‌లు పంపిణీ చేశారు. తర్వాత బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లే గ్రౌండ్ పరికరాల అందజేత



**అచ్చంపేట సూర్యన్యూస్:** అమెరికా బుల్ డాగ్స్ వారిచే గురువారం అచ్చంపేటకు చెందిన మల్లికార్జున్ చెంచువిద్యార్థులకు ప్లేగ్రౌండ్ పరికరాలు అందజేశారు. గత సంవత్సరం అక్టోబర్ 2025 వ నెలలో అచ్చంపేట నందలి మల్లికార్జున వనవాసి ఆవాస్ విద్యార్థులతో న్యూయార్క్ లో ఉంటున్న తాడూరు వాసి అగు శ్రీమతి జనుంపల్లి ప్రసన్న సందర్శించి వారితో ముచ్చటించిన సందర్భంలో విద్యార్థులకు ఆహ్లాదాన్ని మరియు ఆరోగ్యాన్ని అందించెడి" ప్లే గ్రౌండ్ ఎక్విప్మెంట్ " అందించుటకు హామీ ఇచ్చారు. ఈ మేరకు అచ్చటి బ్లూ డాగ్ బోట్స్ విద్యార్థులచే ప్రత్యక్షంగా మన విద్యార్థుల తో సంప్రదింపులు జరిపి. అంతేగాక వారికి సొంత ప్రేరణ కల్పించారు. ఆ కారణాన వారు పరస్పరం సహకరించుకొని మన పిల్లలకు అవసరమైన ఆరు బయలు ఆట వస్తువుల కొరకు 90,000 రూపాయలను వారే జమచేసి పంపారు. ఇట్టి పరికరాలను నేడు నూతన సంవత్సరం కానుకగా భావించి, మన విద్యార్థులకు కమిటీ సభ్యులతోపాటు, సత్యసాయి యోగ కమిటీ వారి సమక్షంలో పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమ సూర్తితో అచ్చంపేట సత్యసాయి యోగా కమిటీ వారు విద్యార్థులకు అదనంగా అవసరమైన ఇతరత్రా వాటిని సమకూర్చుటకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రేయోభిలాషులకు ఆవాస ఇంచార్జ్ గట్టు అశోక్ రెడ్డి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం - సర్పంచ్ ఖాజా బేగం అన్వర్



**కోడేరు, సూర్యన్యూస్ :** మండలంలోని నర్సాయిపల్లి గ్రామంలో పారిశుద్య మరియు త్రాగునీరు సైడ్ డ్రైనేజీల సమస్యలపై సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ పంచాయతీ కార్యదర్శి తో మరియు కార్మికులతో గ్రామపంచాయతీ భవనంలో సమీక్షలో పాల్గొన్నారు. గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని ప్రచారంలో నేరుగా కొన్ని వార్డులలో వీక్షించాను మరియు కొన్ని ప్రజల ద్వారా వార్డ్ మెంబర్ల ల ద్వారా తెలుసుకోవడం జరిగింది అని ఆమె అన్నారు. సమస్యలకు కొద్ది రోజుల్లో శాశ్వత పరిష్కార మార్గం ఉంటుందని స్పష్టం చేశారు. ఏడో వార్డులో రోడ్ సమస్యలు, డ్రైనేజ్ జామ్ అయిందని వార్డ్ మెంబర్ చిట్టకొండ ఆంజనేయులు తెలిపారు. ఐదవ వార్డులో కరెంటు సరిగా అందడం లేదని రెండు పోల్స్ కావాలని ఐదో వార్డ్ మెంబర్ తలారి శ్రావణి పృథ్వీరాజ్ సర్పంచ్ ద ృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే పూర్తిగా పరిష్కరించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ , పారిశుద్ధ కార్మికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ గుడ్డెందొడ్డి పద్మవతి నర్సింహులును సన్మానించిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి



**ధరూర్ సూర్య న్యూస్:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని గుడ్డెందొడ్డి గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కె.పద్మావతి నర్సింహులు లను రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సన్మానించారు. అంతకుముందు మంత్రివర్యులను నూతన సంవత్సర సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ అభివ ృద్ధి కోసం తనవంతు క ృషి ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి తెలియజేశారు.

## త్రాగునీటి మోటర్‌ను ప్రారంభించిన సర్పంచ్ : మ్యాకలి వెంకటమ్మ హన్మంతు



**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ మ్యాకలి వెంకటమ్మ హన్మంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలోని రెండవ వార్డు, మూడవ వార్డులలో గత కొంత కాలం నుండి తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడంతో ఎన్నికలో గెలిచిన వెంటనే గ్రామ సమస్యలపై ప్రత్యేకంగా చొరవ తీసుకొని మొదటి పని ప్రజలకు మంచినీటి సమస్య ను తీర్చడం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత ,వార్డు సభ్యులు గొల్ల భారతి గోవిందు, బతికే ఆనందమ్మ,వెంకటేష్ నామాల లాలప్ప, బతికే సాయిలు, దేవారి మొగులప్ప, గ్రామ యువకులు బట్టి భీమప్ప, ఏం.వెంకటయ్య, శివరాజ్ ఓటర్ అంజి గుడికాడీ అనందు కోతి విజయ్ ,పంతులు వెంకట్,రవి ఉదయ్, ఫీల్డు అసిస్టెంట్ మానిక్యప్ప ఎన్ .నర్సిములు, చిన్న కన్కప్ప విజయ్ భగవంతు ,గురువయ్య ,గజలప్ప పంచాయతీ కార్మికులు వెంకటేష్ మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరిని కల్సి పుస్తకాన్ని అందించిన నాగేష్ గౌడ్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్:** నారాయణపేటలో మిని స్టర్ డాక్టర్ వాకిటి శ్రీహరికి ప్రకృతి నియమాలు పుస్తకాన్ని నాగేష్ గౌడ్ మెడికల్ కాలేజ్ డేటా ఏంట్రీ ఆపరేటర్ మంత్రికి బహుకరించారు. ఈ పుస్తకం కర్మ, స్వేచ్ఛా సంకల్పం, విధి మరియు విముక్తి అనే భావనలను అన్వేషిస్తుంది. ఇది ఈశోపనిషత్తు మరియు శ్రీమద్-భాగవతంతోసహా పురాతన వేద గ్రంథాలపై ప్రభుపాద ప్రసంగాలు, రచనల నుండి సంకలనం చేయబడింది. ఈ వచనం ప్రక ృతి యొక్క కనిపించని నియమాలు (కర్మ) బద్ధ ఆత్మను ఎలా నియంత్రిస్తాయో మరియు కృష చైతన్యం ద్వారా వాటి కంటే ఎలా పైకి ఎదగాలో వివరిస్తుంది ముఖచిత్రం క ృష?డిని అంతిమ నియంత్రికుడిగా చిత్రీకరిస్తుంది, ప్రక ృతి నియమాల ఇతివ ృత్తాన్ని వివరిస్తూ, తీగలతో బొమ్మలను తారుమారు చేస్తుంది.

## సివిల్ సర్వీసెస్ పబ్లిక్ సర్వీస్ పరీక్షలు సన్నద్ధత పోస్టర్ ఆవిష్కరించిన పియు వీసీ జి.ఎన్.శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా జనవరి 2 వ తేదీన లైబ్రరీ ఆడిటోరియంలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలు మరియు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ పరీక్షలు – సన్నద్ధత అంశం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి సంబంధించినటువంటి పోస్టర్ ను యూనివర్సిటీ వీసి జీ.ఎన్ శ్రీనివాస్,రిజిస్ట్రార్ రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశానికి ముఖ్య వక్తగా సిఎస్‌బిఐఎ ఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత హాజరై లైబ్రరీ ఆడిటోరియంలోమధ్యాహ్నం రెండు గంటలకు విద్యార్థులకు "సివిల్ సర్వీసెస్ పరీక్షలు మరియు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ పరీక్షలు – సన్నద్ధత" అనే అంశంపై దిశ నిర్దేశాం చేస్తారని ఐబిక్సా యూనివర్సిటీ ఇంచార్జ్ ఆంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ వీసీ జీ.ఎన్. శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ రమేష్ బాబు ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ఐయిబ్బా జాతీయ అధ్యక్షులు గౌడ కిరణ్ కుమార్,రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్,బి ఆర్ ఎస్ వి పియు అధ్యక్షులు గడ్డం భరత్ బాబు ,యూనివర్సిటీ ప్రొఫెసర్స్ హాజరవుతారని అన్నారు.యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ రవి కాంత్, పీజీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ క ృష?య్య, రాంమోహన్, రవీందర్ గౌడ్,గాలేన్న, పర్వతాలు, వెంకటేష్, అయిబ్బా యూనివర్సిటీ నాయకులు పరుశరాముడు, రామక ృష?,రాజేష్, శ్రీకాంత్, శేఖర్,ముకేష్,శశి వర్ధన్,ప్రణీత్ పాల్గొన్నారు.

---

## జిల్లా కలెక్టరేట్ సిబ్బందికి హెల్మెట్‌లు పంపిణీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ జిల్లా కలెక్టరేట్ లో పనిచేస్తున్న పురుషులతో పాటు మహిళా సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. శరీరంలోని ఏ ఇతర భాగాలకు గాయం అయినా చికిత్స ద్వారా మానిపో వచ్చని, అయితే తలకు తీవ్రమైన గాయం జరిగితే ప్రాణాపాయం కలగడం తో పాటు వారి కుటుంబాలకు తీరని నష్టం వాటిల్లుతుందని తెలిపారు. తన కుటుంబంలో జరిగిన ఒక సంఘటనను నెమరు వేసుకుంటూ, రోడ్డు ప్రమాదం లో తన సొంత కుటుంబ సభ్యున్ని కోల్పోయానని, అటువంటి పరిస్థితి ఇంకొకరికి రావద్దని ఆయన అన్నారు. "మనము ప్రొద్దున్నే ఇంటి నుండి బయలుదేరినప్పుడు మన కుటుంబ సభ్యులు చిరునవ్వు తో సాగనంపుతారు, సాయంత్రం మనం తిరిగి వెళ్ళేటప్పుడు వారిలో అదే చిరునవ్వు ఉండేటట్లు భద్రంగా ఇంటికి చేరాలని ఆయన అన్నారు. అందువల్ల ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి, హెల్మెట్ ధరించి, సురక్షితంగా ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్డు భద్రత కారక్రమంలో తను కూడా తన వంతు బాధ్యతగా తన సొంత డబ్బులతో జిల్లా కలెక్టరేట్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. కొన్ని అదనపు హెల్మెట్లు ఎ.ఓ కార్యాలయంలో ఉంచుతున్నట్టు ఆయన తెలిపారు. ఒక వేళ ఎవరైనా సిబ్బంది హెల్మెట్ వేసుకోకుండా మర్చిపోయి వస్తే, సాయంత్రం వారు ఎ.ఓ కార్యాలయం నుండి హెల్మెట్ తీసుకొని భద్రంగా ఇంటికి వెళ్లాలని, మరుసటి రోజు వారు తీసుకెళ్లిన హెల్మెట్ ను తిరిగి ఎ.ఓ కార్యాలయంలో అందించాలని ఆయన కోరారు. కలెక్టరేట్ సిబ్బంది ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగించాలని కోరారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహనను ఇతరులకు కూడా వ్యాప్తి చేయాలని, ప్రతి ఒక్కరిని ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రేరేపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ ఈ. నవీన్ తో పాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## అయిజలో గులాబీ శ్రేణుల నూతన సంవత్సర సంబరాలు : మాల నరసింహులుకు ఘనసన్మానం



**ఐజ సూర్య న్యూస్ :** కొత్త సంవత్సరం 2026కు స్వాగతం పలుకుతూ అయిజ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నాయకులందరూ ఒకచోట చేరి శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పట్టణంలో రాజకీయ కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా అయిజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు ని పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులందరి సమక్షంలో మాల నరసింహులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో పార్టీ శ్రేణులందరూ ఐక్యంగా ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నేత నెస వెంకటేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్, మాజీ బీఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ నరేష్ లతో పాటు పర్ష, సెంట్రింగ్ మధు, భరత్, రవి, మనోజ్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు. ప్రతి కార్యకర్తను పేరుపేరునా పలకరిస్తూ నరసింహులు శుభాకాంక్షలు తెలపడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ నేతలందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ, మిఠాయిలు తినిపించుకుంటూ నూతన సంవత్సర వేడుకలను ఒక కుటుంబ పండుగలా నిర్వహించారు.

---

## రత్నగిరి కాలనిలో నూతన సంవత్సర పండగ ఉత్సవాలు

**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని రత్నగిరి కాలనిలో నూతన సంవత్సర క్రిస్మస్ పండగ ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, మార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ యాకోబు పిలుపు మేరకు కాలనీలోని చర్చిలో ప్రార్తనలను నిర్వహించారు, ప్రతి ఒక్కరు ఈనూతన సంవత్సరంలో సుఖసంతోష్యాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలనికోరారు, నూతనంగా ఏర్పటైనా గ్రామపంచాయతీలో ఎన్నికైన ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్లకు సంసన్, ఇస్సాకు, శాలువాతో సన్మానించారు, కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మునిస్వామి, మాజీస్వామి రామకృష వేణు, మధు, వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేతివానిపల్లి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - సర్పంచ్ ఎంపద్మా వెంకటేష్ నాయక్



**మల్దకల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతివానిపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ ఎం పద్మ వెంకటేష్ నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ: ప్రజల జీవితాల్లో నూతన సంవత్సరం సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. నూతన సంవత్సరం సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. గతాన్ని సమీక్షించుకుని బంగారు భవిష్యత్తు నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని ప్రతి ఒక్కరు ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకున్నారు.

## కోదండాపురం పోలీస్‌స్టేషన్లో ఎస్సై మర్యాదపూర్వకంగా కలుసుకున్న సర్పంచ్



**ఇటిక్యాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లి మండల పరిధిలోని కోదండాపురం పోలీస్ స్టేషన్‌లో గురువారం నాడు ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డిని వేముల గ్రామ సర్పంచ్ డిరాజు కలుసుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్సై వారిని నూతనంగా ఏర్పడిన గ్రామ సర్పంచ్ డి రాజు కలుసుకొని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డి నరేందర్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుని కలిసిన బిజెపి పార్టీ నుండి గెలుపొందిన అభ్యర్థులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ నివాసంలో దామర గిద్ద మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి నుండి గెలుపొందిన సర్పంచ్ లు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు మర్యాద పూర్వకంగా జిల్లా అధ్యక్షుడు సత్యాయాదవ్ నీ కలిసి శాలువాతో సన్మానించారు కార్యక్రమాల్లో కందెన్ పల్లి గ్రామ సర్పంచ్ అంజి ,చాకల్ వని పల్లి సర్పంచ్ రాజు, దామరగిద్ద ఉప సర్పంచ్ సత్యనారాయణ తో పాటు వత్తూగుండ్ల వార్డు మెంబర్ లాలప్ప వెంకటయ్య శివరాజ్ తో పాటు అయగ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కొన్నూరు గ్రామ సర్పంచ్ రసూల్ బి గుడూషా



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం కోన్నూరు గ్రామానికి చెందిన ఎరుకలి ఎల్లమ్మ పూరి గుడిసెలోఒక్కతే నివాసం ఉంటుంది. గత సంవత్సరం ఎల్లమ్మకు పూరిగుడిసె వర్షానికి కురవడంతో గుడుషా 10000 విలువగల తాడిపత్రి మూడు నెలలకు సరిపడా సరుకులు అందజేశారు. ఎల్లమ్మ నివాసం ఉంటున్న గుడిసెలో కరెంటు లేక చీకటిలో బ్రతుకుతుంది విషయం తెలుసుకున్న కొన్నూరు గ్రామ సర్పంచ్ రసూల్ బి గుడూషా ఎల్లమ్మ గుడిసె కావాల్సిన సర్వీస్ వైరు కరెంటు బోర్డు కు సంబంధించిన వస్తువులు అందజేసి కొన్నూరు గ్రామ సర్పంచ్ తన ఉదారత చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో నాయిని రాము, చాంద్ పాషా, మొగిలన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదవృద్ధ వితంతువులకు చీరలు బట్టలు పంపిణీ





**చిన్నచింతకుంట. సూర్యన్యూస్:** చిన్నచింతకుంట మండలకేంద్రములోని ఎస్సీ కమ్యూనిటీహాలులో యంబిడిఓ సెక్రెటరీ ఎస్. శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నిరుపేదవృద్ధ వితంతువులకు చీరలబట్టలు పంపిణీ చేశారు. స్థానికచర్చ్ పాస్టర్ రెవ.ఎ.ఎస్.గిద్యోన్ వాక్యసందేశమిచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగాపిఎసిఎస్ అధ్యక్షులు సి.సురేందర్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి హాజరై కేకే కట్ చేసి నిరుపేద వృద్ధ వితంతువులకు చీరల బట్టలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలు నిరుపేదల మధ్యన జరుపుకోవడం మంచి కార్యంలో పాల్గొనడం మాకు చాలా సంతోషం కలిగిందనీ ఆనందం వ్యక్తం చేశారు.ఈ అవకాశం కల్పించిన శేఖర్ ను అభినస్తున్నామని కొనియాడారు.మాజీ కో అప్షన్ సభ్యులు జి.జి.పౌల్ ,మహమూద్ ,దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం పేదలకు బట్టలు పంపిణీ చేయడంలో శేఖర్ ముందుంటారని దాదాపుగా గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమము చేస్తున్నాడనీ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ఎస్. సౌలు,మండల కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ వార్డ్ మెంబర్లు శివమ్మ, గౌస్, బాలకృష్ణ నోహన్, ఇశ్రాయెల్, రాజు ఆదిత్య, రవితేజ, రాహుల్ సుమంత్, బన్నీ, అరవింద్, సంపత్, శ్యామ్, హాని, శశి, సతీష్, చింటూ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ముద్ద రాములు





**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని కోల్పూర్ గ్రామ సర్పంచ్ ముద్ద రాములు గ్రామ పెద్దలు ప్రజలకు, యువకులకు, నాయకులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆనంతరం గ్రామపంచాయతీ దగ్గర క్రికెట్ కిట్ అందజేశారు. అదేవిధంగా మండల ప్రాథమిక పాఠశాల వెళ్లి పిల్లలకు ప్రధానోపాధ్యాయులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలతో కొంతసేపు మాట ముచ్చట్లాడుతూ పిల్లలతో నూతన సంవత్సరం కేక్ కట్ చేయించి పిల్లలందరికీ కేకు స్వీట్లు పంచ్ పెట్టడంతో పాటు చిన్న పిల్లలకు ఆట వస్తువులు అందింజేశారు. మీరంతా బాగా చదివి ప్రయోజకులు కావాలని పాఠశాలకు విద్యార్థిని విద్యార్థుల సూచించారు. మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు పాటించాలని సరైన పోషకాలు అందే విధంగా మధ్యాహ్న భోజనం రుచిగా వండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ బంగి రాకేష్, పెద్దరాజు, చిన్నరాజు, వడ్డే మహదేవ్, కె వి నరసింహ, బంగి నవీన్ ,కాంగ్రెస్ నాయకులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు పోతుల రాము, శంకర్ లింగం, హుసేన్నప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప, డాక్టర్ తేజస్విని ఆశ వర్కర్లు విద్యార్థినీ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై ఆరా.... ప్రజలతో మమేకం

### - సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి





**కోడేరు, సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని అభివృద్ధి పనులపై సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి గురువారం ఆరా తీస్తూ ప్రజలతో మమేకమై తిరిగారు. ఈ సందర్భంగా ఆయన గురువారం అభివృద్ధి పనులపై పలు వార్డుల్లో పర్యటించి అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. ప్రతి వార్డులోని ప్రజలతో మమేకమై కలిసిపోయారు. జరుగుతున్న పనుల గురించి ఊరి అభివృద్ధి గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తామని అభివృద్ధిలో ఎక్కడ తగ్గేది లేదని సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి ప్రజలకు సూచించారు. పుట్టిన ఊరి రుణం తీర్చుకునే అవకాశం లభించిందని అందుకోసం అహర్నిశలు శ్రమిస్తానని ప్రజలతో మాట్లాడారు. అభివృద్ధిలో ఎవరికి ఆటంకం కలిగించకుండా ప్రతి వార్డ్ మెంబర్ అభివృద్ధి పనుల్లో భాగం కావాలన్నారు. అదేవిధంగా మండలంలోని గురుకుల పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటు న్నామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించడమే లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కోడేరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. అభివృద్ధిలో సహకరిస్తున్న అందరిని గుర్తుంచుకుంటామని అందుకోసం ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

## పౌష్టికాహారాన్ని ఉపయోగించుకోవాలి

### - ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్



**పదర. సూర్య న్యూస్ :** పదర మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో గురువారం నాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఇప్పలపల్లి సర్పంచ్ గేమ నాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాలను తగ్గించడం కోసం ప్రభుత్వం గర్భిణీ స్త్రీలక బాలింతలకు. ఐదు సంవత్సరాలలో పిల్లలకు అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసిందని అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు. బాలింతలు. కిశోర బాలికలు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని దీనివలన. నర్సరీ. ఎల్కేజీ. యూకేజీ.. సంబంధించిన అన్ని సిలబస్ నేర్చుకుంటారని ఆయన అన్నారు. అంతకంటే ముందు మొదటి. రెండవ. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం పదవి విరమణ పొందిన ఆయా గోలి సుశీలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వెంకటయ్య. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్. అంగన్వాడి టీచర్ ఝాన్సీ రాణి. రేవతి. సామాజిక కార్యకర్త రామావత్ సేవ. పిల్లల తల్లిదండ్రులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోగుళాంబ గద్వాల్ ఎస్పీకి సీనియర్ ఐపీఎస్ హెూదా



**గద్దల సూర్య ప్రతినిధి :** జోగుళాంబ గద్వాల్ జిల్లాలో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి. శ్రీనివాసరావు, ఐపీఎస్.,కి సీనియర్ ఐపీఎస్., అధికారిగా పదోన్నతి లభించడం జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణంగా నిలిచింది. విధి నిబద్ధత, పరిపాలనా దక్షత, ప్రజా శాంతి భద్రతల పరిరక్షణలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా ఈ పదోన్నతి లభించిందని పోలీస్ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ సందరరేగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల్ డీఎస్పీ వై. మొగులయ్య, ఏఆర్ డిఎస్పీ నరేందర్ రావు, ఏవో సతీష్ కుమార్, ఆర్ఐలు వెంకట్, హరీష్, గద్వాల్ అల్లంపూర్ శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, రవిబాబు, టాటా బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవి, భరోసా ఎస్సై తారక, ఐటీ సెల్, సైబర్, డిసిఆర్బి, స్పెషల్ బ్రాంచ్, క్లూస్ టీం తదితర విభాగాల అధికారులు, సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు



**గద్వాల సూర్య ప్రతినిధి :** జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం-2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ౦ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, సిరిసంపదలతో ఉండాలని మనసూర్తిగా కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. పబ్లిక్‌కు జవాబుదారీతనంతో వ్యవహరించడం పోలీస్ బాధ్యత అని, సీనియర్ అధికారులుగా ప్రజల అంచనాలను అందుకునేలా నడుచుకోవాలని సూచించారు. సమాజంలో మంచి-చెడ్డవాళ్లు ఉన్నప్పటికీ, నిర్దోషులను ఇబ్బంది పెట్టకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళు ఎదురైనా, వాటిని అధిగమించేందుకు సిబ్బంది అందరూ సహకరించారని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా టీం వర్క్‌తో, ఒక కుటుంబంలా ఐక్యతతో, కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల్ డీఎస్పీ వై. మొగులయ్య, ఏఆర్ డిఎస్పీ నరేందర్ రావు, ఏవో సతీష్ కుమార్, ఆర్ఐలు వెంకట్, హరీష్, గద్వాల్ - అల్లంపూర్ - శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, రవిబాబు, టాటా బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవి, భరోసా ఎస్సై తారక, ఐటీ సెల్, సైబర్, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, క్లూస్ టీమ్ తదితర విభాగాల అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయిజలో ఘనంగా భీమా కోరెగావ్ విజయ్ దివాస్ వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో భీమా కోరెగావ్ శౌర్య దినోత్సవం (విజయ్ దివాస్) వేడుకలను స్థానిక యువత అత్యంత ఉత్సాహంగా, సూర్తిదాయకంగా నిర్వహించారు. 1818 జనవరి 1న జరిగిన చారిత్రాత్మక యుద్ధంలో అగ్రవర? అహంకారానికి వ్యతిరేకంగా పోరాడి, విజయం సాధించిన మహర్ వీరుల త్యాగాలను ఈ సందరరేగా స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న యువత మాట్లాడుతూ ఆత్మగౌరవం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన పోరాటమే భీమా కోరెగావ్ యుద్ధమని కొనియాడారు. కేవలం 500 మంది మహర్ వీరులు, అపారమైన మదగర్వంతో ఉన్న 28,000 మంది పీష్వాల సైన్యాన్ని ధైర్యసాహసాలతో మట్టికరిపించి, చారిత్రాత్మక విజయాన్ని అందుకున్నారని గుర్తుచేశారు. మమ్మల్ని మనుషులుగా గుర్తించి గౌరవం ఇవ్వండి అని వేడుకున్నా, సూది మొనంత మర్యాద కూడా ఇవ్వమని తిరస్కరించిన నాటి పాలకుల అహంకారాన్ని అణచివేసిన రోజని వారు పేర్కొన్నారు. మహర్ వీరుల ధైర్యం, చైతన్యం నేటి తరానికి మరియు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భీమా కోరెగావ్ వీరులకు నివాళులర్పిస్తూ, వారు చూపిన బాటలో నడుస్తామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు దళిత, బహుజన సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# పాత పాలమూరు సమస్యలపై సిపిఎం సర్వే

**- డ్రైనేజీలు మురుగు కాలువలు పేదల ఇండ్లను పరిశీలించిన సిపిఎం బృందం**





పాలమూరు సూర్యన్యూస్: మహబూబ్‌నగరంలోని పాత పాలమూరు దళిత కాలనీలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సమస్యలపై సర్వే చేపట్టారు. ఈ సందరరేగా కాలనీలో మురుగు చెత్త చెరారంతో పేరుకుపోయిన డ్రైనేజీలు, మురుగుకాలువలు, ఇల్లు కూలిపోయి ఇబ్బందులు పడుతున్న పేదల ఇండ్లను పరిశీలించి సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రాములు మాట్లాడుతూ వర్షం వస్తే పాత పాలమూరు ప్రజల నివాసాలు, ఇండ్లలోకి మురుగునీరు, బురద చేరి ఇబ్బందులపాల వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బండ్ల గిరి కురివిశెట్టి కాలనీ ఎర్రకుంట నుండి వచ్చే మురుగునీరు అంతా పాత పాలమూరు పేదల ఇండ్ల మధ్యన ప్రవహిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు, పేద ప్రజలు ఉండే ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వముగాని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడిచిన ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పాత పాలమూరులోని పేదలు దళితులు నివాసాలు ఉన్న ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేదంటే పేదలను సమీకరించి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బొల్లె చంద్రకాంత్, నాయకులు విషు?వర్ధన్, రాజ్ కుమార్, ప్రశాంత్, గోపాల్ స్వామి, శ్రీనివాసులు,నవాబ్ ఖాన్, జహంగీర్, మన్యం, వెంకట్రాములు, వెంకన్న పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువులు మనుషులు కారా...?

**- వారికి కనీస ప్రాథమిక హక్కులు లేవా...?**
**- సోకాల్డ్ హక్కుల సంఘాలు ఎక్కడ ఉన్నాయి**
**- కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఏడాది డిసెంబర్ నెలలో మొత్తంగా బంగ్లాదేశ్లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై నీఛాతీ నీచంగా హిందూ యువకులను మంటలకు ఆహుతి చేస్తుంటే అంతర్జాతీయ పౌర హక్కుల సంఘాలు ఏం చేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. భారత్ దేశంలోనీ మైనార్టీ మతస్తులపై ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా, దిక్కులు పిక్కటిలీలా మీడియా మొత్తం ఏకం చేసి మాట్లాడుతున్నారు. మానవ హక్కుల సంఘాలు పౌర హక్కుల సంఘాలు వామపక్ష ప్రేరిత మీడియా సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై కారాలు మిరియాలు రూనూరుతూయని అన్నారు. భారత ఉపఖండంలోని ఒక భాగమైన బాంగ్లాదేశ్ లో 71 తర్వాత రోజురోజుకు హిందు వుల జనాభా తగ్గుతూ 22 శాతం ఉన్న హిందూ జనాభా ఈరోజు సింగిల్ డిజిట్ కు పడిపోవడానికి కారణం ఎవరు? అని అడిగారు. డిసెంబర్ నెలలో ఒక వారం లోనే ముగ్గురు హిందూ యువకులను అగ్గిపాలు చేసిన మతోన్మాదుల గురించి ఇటు అంతర్జాతీయ సంఘా లు గాని దేశంలోని పౌర హక్కుల సంఘాలు గాని మానవ హక్కుల సంఘాలు గాని నిమ్మకు నిరెత్తినట్టుగా ఉండడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. వీరి దృష్టిలో హిందువులు మాన వులు కారా మరీ ముఖ్యంగా బాంగ్లాదేశ్ లోని హిందువుల కు మానవ హక్కులు లేవా. దీని విషయంలో జాతీయ మీడియాలో వస్తున్న వార్తలు కూడా తెలుగు మీడియాలో రాకపోవడం బాంగ్లాదేశ్ హిందువుల పట్ల నిర్లిప్త వైఖరి నిర్లక్ష్య వైఖరిప్రదర్శించడం ఎంతవరకు సమంసమని అన్నారు.దేశంలోని ఆసేతు హిమాచలము ఒకే కంఠంతో బాంగ్లాదేశ్ లో జరుగుతున్న మైనారిటీ హిందువులపై జరుగుతున్న మారణ కాండను వ్యతిరేకించకపోతే అది మన కడపల వరకు వచ్చే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా దేశంలోని పౌర హక్కుల సంఘాలు మానవ హక్కుల సంఘాలు, రాజకీయ మీడియా ఒక్కసారి ఆలోచించి బంగ్లాదేశ్ లోని కీలుబొమ్మ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. అక్కడ జరుగుతు న్న మారణకాండని ఆపడాని కి భారత ప్రభుత్వానికి వెన్ను దన్నుగా నిలవాల్సిన అవసరం ఉందని కోరారు.

# టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) తెలంగాణ తహసీల్దార్ అసో సియేషన్? (టీజీటీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరే ట్ వీడియో కానారేన్స్ హల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను చేతుల మీదు గా ఆవిష్కరించారు. ఈ సందరరేగా టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ యూనియన్ నాయకులు అదనపు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు చింత రవి, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, తహసీల్దార్ బక్క శ్రీను,ఉపా ధ్యక్షులు రామక్రిష?, హజారే బి,రాణి దేవి,బాలరాజు, తహసీల్దార్ లు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ మక్తల్ మండల అధ్యక్షుడిగా నరసింహ




**మక్తల్ సూర్య న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మక్తల్ పట్టణంలోని కాకతీయస్కూలులో ఎన్నుకోవడం జరిగింది.మక్తల్ మండల అధ్యక్షుడుగా ఉన్న బొమ్మనపాడు రవీందర్‌ను నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందున ఆయన స్థానంలో మక్తల్ మండల అధ్యక్షుడిగా గుడిగండ్ల నరసింహని, గౌరవ అధ్యక్షులుగా ఆత్కూర్ నర్సిరెడ్డి ని, ప్రధాన కార్యదర్శిగా రాకేష్ ని జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకులుగా భీమ్ రెడ్డి వెంకట్రాములు వ్యవహరించగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందరరేగా గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, అధ్యక్షులు నరసింహా మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమం సమస్యల పరిష్కారం కోసం తాము అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొనడం జరిగింది. తపస్ మక్తల్ మండల కార్యవర్గం : ఉపాధ్యక్షులుగా ప్రహ్లాద్, రామాంజనేయులు, వీణ సహాయ కార్యదర్శులుగా వనజ, రాజాంజనేయులు, శివజ్యోతి మండల సమన్వయకర్తలుగా జి నరేష్, రాములు, రాము గౌడ్ కోశాధికారిగా అనిల్ రెడ్డి మీడియా ఇన్చార్జిగా సురేష్ కాంప్లెక్స్ కన్వీనర్లుగా రవీందర్ రెడ్డి, జగదీష్, సౌమ్య, ప్రవర్ధన్, ప్రకాష్ ,స్వప్న, మదన్, శివరాజ్, మానస. కార్యదర్శులుగా వెంకటేష్ నర్సింలు, కనకాద్రి కమలాకర్ దన్ సింగ్ నరసింహ అంజప్ప సోమనాథ్ భాస్కర్ నాయక్, మహిళా ప్రముఖులుగా అనురాధ, మౌనిక, రమ్య,సాయిపవని, వరలక్ష్మి,జ్యోతి, ప్రతిభ,కల్పన,బిందు తదితరులను ఎన్నుకొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్యప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మరియు గద్వాల నియోజకవర్గ ప్రజలకు బాసు హనుమంతు నాయుడు నూతన సంవత్సర(2026) శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 2026 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని,ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని,సంపద,సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని. "కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహదృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలని అన్నారు. కోతల, ఎగవేతల,అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఈ సంవత్సరమైనా భగవంతుడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు.గద్వాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ అందిస్తారని ఆశిస్తూ మరోసారి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన ఎస్పీ డి.జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి డి.జానకి జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్‌కు పదోన్నతి లభించింది. సీనియర్ ఎస్పీగా పదోన్నతి గురువారం నుండి అమలులోకి వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. నిన్నటి నుంచే జిల్లా ఎస్పీ గారు సెలక్షన్ గ్రేడ్ హోదాలో విధులు నిర్వహిస్తున్నారు. సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందరరేగా అదనపు ఎ ప్పి ఎన్బి. రత్నం ఏ.ఆర్.అదనపు ఎస్పి.సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి,గిరిబాబు, సిఐలు శుభాకాంక్షలు తెలిపారు.

## టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**గద్వాల సూర్య ప్రతినిధి:** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ అసోసియేషన్ (టీజీటీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని గురువారం గద్వాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, జనరల్ సెక్రటరీ కె. అజిత్ కుమార్, టీజీటీఏ జిల్లా అధ్యక్షుడు వీరభద్రప్ప, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రెడ్డి అన్న ఉంటే.. సంతోషాలు వెన్నంటే

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రిపోర్టర్ సత్యం, రాజు



**మల్దకల్ సూర్య న్యూస్:** శ్రీనివాసరెడ్డి అన్న ఎక్కడ ఉంటే అక్కడ ఆనందాలు వెన్నంటే ఉంటాయని జర్నలిస్ట్ సత్యం, రాజు అన్నారు. బిజ్వారం సర్పంచ్ శైలజ, శ్రీనివాసరెడ్డి నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవలు అందించే గొప్ప వ్యక్తిత్వ శ్రీనివాసరెడ్డి అని కొనియాడారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ శైలజ, శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ నూతన సంవత్సరం అందరికీ మేలు చేస్తుందని ఆకాంక్షించారు. మల్దకల్ మండలం బిజ్వారం గ్రామ ప్రజలకు, నాయకులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి మాల నర్సింహులు ఆర్థిక సహాయం



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మైలోనిగడ్డ కాలనీకి చెందిన గారడీ జాకీర్ హుస్సేన్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అయిజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు గురువారం బాధితుని స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. జాకీర్ హుస్సేన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచిస్తూ బాధితుడికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం తన వంతు సామాజిక బాధ్యతగా వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల నగదును వ్యక్తిగతంగా ఆర్థిక సహాయంగా అందజేశారు. జాకీర్ హుస్సేన్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేష వెంకటేష్, మైలోనిగడ్డ కాలనీకి చెందిన బోయ బడేసాబ్, అయిజ మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచిన మాల నర్సింహులును స్థానికులు అభినందించారు.

## శ్రీఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కరపత్రం విడుదల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం కొరకు ఏర్పాటైన విగ్రహ ప్రతిష్టాపన సమితి ద్వారా గురువారం మహంకాళి దేవాలయంలో కరపత్రం విడుదల చేశారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో శివాజీ విగ్ర హం ఏర్పాటు చేయాలని అందుకు అన్ని వర్గాల ప్రజల సహకారాన్ని తీసుకుని ముందుకు వెళ్లాలని సమితి సభ్యులు నిరయించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగరసంగ చాలక్ డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి, పెద్దలు జికే.కూర్మన్న, రఘురామయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి, కన్న శివ కుమార్, పవన్ లాహోటి, రఘువీర్ యాదవ్,గడ్డం తిప్ప న్న, పోషల్ వినోద్,విజయ్ సాగర్, శ్రీపాద కులకరి?, శ్రవణ్, ప్రవీణ్, నవీన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్‌నీ సన్మానించి బిజెపి రాష్ట్ర నాయకులు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నారాయణపేట కు చెందిన న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ ను కేంద్ర ప్రభుత్వ న్యాయవాది గా నియమించడంతో బిజెపి రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ,కే. రతంగ్ పాండు రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. మిఠాయి తినిపించి అభినందించారు. రఘువీర్ యాదవ్ ఇదివరకు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది గా పని చేయగా ప్రస్తుతం ప్రమోషన్ గా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది నియమితులు కావడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్,బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,మీడియా ఇంఛార్జి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వ కంగా కలిసిన నూతన ఆర్ఐ



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్ ఎస్సైగా పని చేసి ఆర్ఐగా పదోన్నతి పొంది గురువారం నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో విజయభాస్కర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నీ పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఎస్పీ పదోన్నతి పొందిన నూతన ఆర్ ఐ విజయభాస్కర్‌కు మూడు స్టార్లు తొడిగి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి కేవలం గౌరవం మాత్రమే కాదు, మరింత బాధ్యతను పెంచుతుందని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి అని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, ఆర్ ఐ నరసింహ పాల్గొన్నారు.

## జర్నలిస్టులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరిపిన ఎస్పి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ఎస్పి కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ జర్నలిస్టులతో కలిసి జరుపుకున్నారు. టి యు డబ్ల్యు జె ఎచ్143 యూనియన్ తరపున జిల్లా ఎస్పీ వినిత్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఎస్పి యికేక్ కట్ చేయించారు. విలేకరులకు కేక్ తినిపించి ఎస్పి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ వారధి నవీన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంత రాం,యూనియన్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,ఎలక్ట్రానిక్ మీడి యా అధ్యక్షుడు రాజశేఖ ర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విషు? వర్ధన్,ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సర్గం,అక్రిడేషన్ కమిటీ మెంబర్అంబాదాస్, సంతోష్, అర్షద్, శ్రీనివాస్, కృష, మధు, నర్సింహ, రఫీ, లక్ష్మీకాంత్, తాహిర్,నవాజ్ ,అజర్ పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రోల్ పంప్ సిబ్బంది కి నూతన సంవత్సరం సందర్బంగా కానుకగా 1000 అందజేసిన జిల్లా ఎస్పీ



**నాగర్‌కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ పోలీస్ పెట్రోల్ పంప్ సిబ్బంది కి జిల్లా %్రూ% సంగ్రామ్ సింగ్‌జి పాటిల్, నూతన సంవత్సరం సందర్భంగా కానుకగా 1000 రూపాయలు బోనస్ మరియు ప్రతి నెల జీతం 14000/- రూపాయలు నుండి 15000/-రూపాయలకు పెంచడం జరిగింది వారితో కేక్ కట్ చేయించి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మరియు వారి యొక్క విద్యార్హత తెలుసుకొని భవిష్యత్తు లో మీకు పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చాడు ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడ్మిన్ ఆర్ఐజగన్, యంటీఓఆర్ఐ రాఘవ రావ్, సిసి బాలరాజ్ మరియు పోలీస్ పెట్రోల్ పంప్ ఇంచార్జి గౌస్ పాషా ఆర్ ఎస్ ఐపాల్గొన్నారు.

## బిందుశ్రీకి డాక్టరేట్ ప్రధానం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని లోకిరేవు గ్రామానికి చెందిన చింతకింది బిందుశ్రీకి ఉస్మానియా యూనివర్సిటీ ఫిలాసఫీ విభాగం నుండి బుధవారం డాక్టరేట్ ప్రకటించింది" ఏడుయకేషనల్ పిలాసఫీ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఇట్స్ రీలావేన్స్ టు మోడరన్ థాట్స్ ఇన్ ఇండియా"అనేఅంశం పైన డాక్టర్ వంశీధర్ పర్యవేక్షణలో ఆమె నిర్వహించిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. మండలంలోని చిన్న పల్లెటూరైన లోకిరేవు నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ సాధించిన మహిళగా బిందుశ్రీ నిలిచింది. కాగా బిందుశ్రీ ప్రస్తుతం కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల అధ్యాపకురాలుగా,రాష్ట్రస్థాయిలో వివిధ సంఘాలలో విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించినందుకు బిందుశ్రీకి లోకిరేవు గ్రామస్తులు, మండలానికి చెందిన ప్రముఖులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** గ్రామాల్లోని ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించారు. గురువారం అధికారులు ప్రజాప్రతినిధులు కొత్త సంవత్సరంలోకి ప్రవేశించడంతో సర్పంచులు అభివృద్ధి పనుల్లో నిమగ్నం కావడానికి ఆసక్తి ఉన్న నిధులు లేకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసి నిధులు కోసం నిరీక్షణతో ఎదురుచూస్తున్నారు. గ్రామపంచాయతీలకు నిధులు లేకపోవడం వలన అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని కొత్త సంవత్సరంలో నిధులు మంజూరు చేసి సర్పంచులు కానుకగా ఇవ్వాలని సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లోని చిన్నచిన్న సమస్యలు పరిష్కరించుకోవడానికి కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే నిధులు విడుదల చేసి సర్పంచుల కానుకగా ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామాల్లోని దేవాలయాల్లో మసీదులలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేసి కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించారు. రైతులు మాత్రం తమ పొలం పనుల్లో మాత్రం బిజీగా నిమగ్నమయ్యారు. యా సంగీకాలము పంటలు పండించుకోవడానికి సాగునీళ్ల కోసం మోటర్లు కాలువల ద్వారా పలు ప్రయత్నాలు కొనసాగుతుంది. ఏదేమైనా కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తో ప్రజలు సంతోషంగా గడుపుకోనున్నారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంది

**- యూరియా సరఫరాలో ఇబ్బందులు లేవు**

**- మండల వ్యవసాయ అధికారి కే రాజశేఖర్**



**మల్దకల్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ చేశారు. మల్దకల్ పిఏసిఎస్, ఏ ఆర్ ఎస్, ఎల్కూరు ప్రైవేటు దుకాణాల్లో ఎరువుల నిల్వ ఉందని రైతులకి తగినన్ని యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారికే రాజశేఖర్ మాట్లాడుతూ: ఎరువుల దుకాణాలలో ప్రతిరోజు యూరియా అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే జరగాలని, యాసంగి సీజన్‌కు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని యూరియా సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేవని తెలియజేశారు. రైతులు తప్పకుండా పట్టాదార్ పాసు బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరని ఏవో రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో కిరణ్, ఉలిగేపల్లి సర్పంచ్ కుమ్మరి లక్ష్మి తిప్పన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ తిమ్మన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు**



**ఐజ సూర్యన్యూస్:** కాలచక్రం వేగంగా కదులుతూ పాత జ్ఞాపకాలను మిగిల్చిన వేళ, సరికొత్త ఆశలు, ఆశయాలతో అయిజ పట్టణంలో నూతన సంవత్సర (2026) వేడుకలు మిన్నంటాయి. స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు దేవేందర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ గడిచిన ఏడాది జ్ఞాపకాలను, అనుభవాలను పదిలపరుచుకుంటూ, కొత్త సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. కాలం ఎవరి కోసం ఆగదని, మనము కూడా కొత్త లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో మేస్త్రి చిన్నన్న రాజు నారాయణ, మద్దిలేటి, మైనర్ బాబు, లెనిన్ బాబు, ఆనంద రాజ్ సుబ్బన్న, నరేంద్ర వర్మ, లోకరాజు, శ్రీకాంత్, ఏసన్న, ఆబెల్, సందీప్ మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, యువకులు పాల్గొని సందడి చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లన్నీ నూతన సంవత్సర శుభాకాంక్షల నినాదాలతో కోలాహలంగా మారాయి.

## మొదటి జన్మదిన వేడుక లో హాజరైన పెద్దొడ్డి సర్పంచ్ రామకృష్ణ



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్ గురువారం కుర్వ నాగేంద్ర కుమార్తె మొదటి జన్మదిన వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ పెద్దొడ్డి రామకృష్ణ హాజరై, ఆయన చేతుల మీదుగా చిన్నారికి అక్షతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలోకుర్వ రాజు,విజేందర్, తిరుమలేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో ఘనంగా అయ్యప్ప స్వాముల ర్యాలీ.. భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. స్థానిక అయ్యప్ప స్వాముల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "మహాపడిపూజ" కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుండే అయ్యప్ప మాలధారులు, కన్నెస్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పట్టణ ప్రధాన వీధుల్లో భారీ శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారుల కోలాటాలు, భజన బృందాల ఆటపాటల మధ్య "స్వామియే శరణం అయ్యప్ప" అనే నినాదాలతో అయిజ పట్టణమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది. కఠిన నిష్ఠతో, నియమబద్ధంగా సాగిన ఈ ర్యాలీలో మాలధారులు అడుగులు వేస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపారు. ఈ పవిత్ర కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు టపాల రామాంజనేయులు, మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప దీక్ష అనేది త్యాగం, క్రమశిక్షణ మరియు సమానత్వానికి ప్రతీక అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ సమానమేనని సందేశాన్ని శబరిమల యాత్ర ప్రపంచానికి చాటిచెబుతోందని, మాలధారణ ద్వారా శరీర శుద్ధి, మనస్సు నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహా పడిపూజ కార్యక్రమం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యాలు పెంపొందాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, రాజశేఖర్, ఖుషి, లక్ష్మణాచారి, మాధవాచారి మరియు అయిజ మండల పరిసర ప్రాంతాల అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

## బాల్ నారాయణ సేవలు ప్రశంసనీయమైనవి

**- జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి జి.వెంకటరమణ**



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత మూడు సంవత్సరములుగా పనిచేసి పదవి విరమణ పొందిన కాళ్ళ బాల్ నారాయణ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహ్ములు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి జి. వెంకటరమణ బాల్ నారాయణ సేవలు ప్రశంసనీయమైనవని కొనియాడారు. కళాశాలలో విద్యార్థుల చేత, సిబ్బంది చేత, ఆప్యాయంగా "తాత" అని పిలుచుకుని, వారి సేవలను వినియోగించుకున్నారని, ఆ క్రమంలో బాల్ నారాయణ అత్యంత క్రమశిక్షణతో, సమయపాలనతో కళాశాలలో పనిచేశారని నోడల్ అధికారి జి. వెంకటరమణ అన్నారు. వీఆర్ఏ స్థాయి నుండి ఆఫీస్ సబార్డినేట్ గా నియమించబడిన రోజు నుండి బాల్ నారాయణ కోడేరులో పనిచేశారు. నేడు వారి పదవీ విరమణ సందర్భంగా బాల్ నారాయణ మరియు వారి శ్రీమతి ని పూలమాలలు శాలువాలతో సన్మానించి, ఉంగరములు మార్పించి షష్టిపూర్తి గావించిన విధంగా అధ్యాపకులు, విద్యార్థులు వారి కేరింతల మధ్య వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అధ్యాపకులు వారి సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత బాల్ నారాయణ విద్యార్థులతో అధ్యాపకులతో కళాశాలతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకొని విద్యార్థులను ఆశీర్వదించారు. కళాశాలలో విద్యార్థులను మనవరాళ్ళుగా, మనవలుగా చూసుకొని సంతోషంతో పనిచేశానని విద్యార్థులు మంచిగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించి దీవించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతమ్మ, శ్రీధర్, వెంకటదాస్, ప్రవీణ్ కుమార్, రమేష్ నాయక్, వెంకన్న, రవి నాయక్, రఫీక్ పాష, బొజ్జానాయక్, నాగుల్ మీరా, రాములు కళాశాల బోధనేతర సిబ్బంది వంశీకృష్ణ విద్యార్థులు, బాల్ నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 37వ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్.





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ 37వ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాల కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నినాదాలు, పోస్టర్లతో అలంకరించిన వాహనంను పచ్చజెండా ఊపికార్యక్రమాన్ని ను అధికారికంగా ప్రారంభించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నెలరోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం, ప్రాంతీయ, జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికులకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించక పోవటం వలన ప్రతి సంవత్సరం వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీటుబెల్ట్ ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నినాదాలతో కూడిన కరపత్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్.టి.ఓ అధికారి రఘు రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ట్యాక్స్ రసీదు, బీమా వంటి అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు నడపనివ్వకూడదని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.ఓ రఘు కుమార్, ఎం.వి. ఐ వాసుదేవ రావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రుబీనా పర్వీన్,రఘు బాబు, ప్రవీణ్ కుమార్, రవాణా శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది,వాహనదారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అయిజలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి: బిజెపి డిమాండ్

**- గద్వాల్ వరకు ప్రయాణమే రోగులకు ప్రాణసంకటంగా మారింది**

**- జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రరెడ్డి**





ఐజ సూర్య న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో తక్షణమే డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం అయిజలో డయాలసిస్ బాధితులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేద రోగుల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరెడ్డి మాట్లాడుతూ అయిజ పట్టణం మరియు పరిసర గ్రామాల్లో సుమారు 47 మంది డయాలసిస్ రోగులు ఉన్నారని, వీరందరూ చికిత్స కోసం నిత్యం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరకక, అనారోగ్యంతో ఉన్న రోగులు నిలబడి ప్రయాణించడం నరకప్రాయంగా మారిందని తెలిపారు. డయాలసిస్ ప్రక్రియ పూర్తయ్యేసరికి అర్ధరాత్రి అవుతుందని, ఆ సమయంలో తిరిగి గ్రామాలకే వెళ్లడానికి బస్సులు లేక రోగులు ఆసుపత్రి ఆవరణలోనే రాత్రంతా గడపాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రయాణ బడలిక తట్టుకోలేక, సరైన సమయంలో చికిత్స అందక గతంలో కొందరు రోగులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలను ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అయిజ ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, తద్వారా 47 మంది రోగులకే కాకుండా చుట్టుపక్కల మండలాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే నిధులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, లక్ష్మణాచారి, ఖుషి మరియు డయాలసిస్ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షటిల్ బ్యాడ్మింటన్ పోటీలో పియు క్రీడా జట్టు విజేతగా నిలవాలి - వీసీ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు క్రీడలు సూర్యన్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా టోర్నమెంట్లో భాగంగా పాలమూరు యూనివర్సిటీ సెటిల్ బ్యాట్మెంటన్ పురుషుల టీం కే ఎల్ ఈ ఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ జనవరి 3 నుండి 6, 2026 వరకు నిర్వహించే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ కు గురువారం బయలుదేరారు. ఈ సందరరేగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,క్రీడాకారులకు మరియు కోచ్ లకు క్రీడా దుస్తులు అందించి పాలమూరు యూనివర్సిటీ తరఫున ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రీడల్లో ఉన్నతంగా రాణిస్తూ పాలమూరు యూనివర్సిటీలో ఉన్నటువంటి క్రీడా సదుపాయలను సద్వినియోగం చేసుకొని యూనివర్సిటీకి ఒక గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు, కోచ్ డాక్టర్ అరుణ్, ప్రొఫెసర్ సత్య భాస్కర్ రెడ్డి, డాక్టర్ రజిని యుగంధర్ ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నర్సరీల పర్యవేక్షణ



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు నర్సరీలను పర్యవేక్షించారు. ఈ సంవత్సరానికి గాను నర్సరీల స్థల పరిశీలన చేసినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం నర్సరీలు ప్రారంభించే ముందు నాణ్యమైన విత్తనాలతో నర్సరీలు ప్రారంభించాలని ఆయన సూచించారు. నర్సరీల ఏర్పాటుకు గాను అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం జనుంపల్లి, తీగలపల్లి గ్రామాలలో నర్సరీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బావాయిపల్లి సర్పంచ్ పరశురాముడు, ఉప సర్పంచ్ రమేష్, ఎంపీఓ. ఈ. బలరాం, పంచాయతీ సెక్రటరీ ఉన్నారు.

## మల్దకల్ మండలానికి రెండు ఫోరంలు

### కాంగ్రెస్ ఫోరం అధ్యక్షులుగా తూము కృషారెడ్డి, రామకృష

**మల్దకల్ సూర్య న్యూస్:** ఒకే మండలానికి సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా పోటాపోటీగా ఇరువురిని ప్రకటించిన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా గెలిచిన వారిలో ఏకగ్రీవం అభ్యర్థులు కూడా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఫోరం అధ్యక్షులుగా ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థి అమరవాయి తూము క ృషా?రెడ్డి, కొద్ది క్షణాల్లోనే కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య బలపరిచిన అభ్యర్థి పెద్దొడ్డి రామక ృష? మండల ఫోరం అధ్యక్షులుగా 13 మంది తో సర్పంచులు ఎన్నుకున్నట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పత్రాలు సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఏది ఏమైనా, ఏమైనాప్పటికీ ఒకే మండలానికి ఇద్దరిని ఫోరం అధ్యక్షులుగా విడివిడిగా ప్రకటించటం ఆయా గ్రామాల ప్రజలను అయోమయానికి గురి చేసినట్లేంది.






## కేటీఆర్‌ను కలిసిన నిరంజన్ రెడ్డి

**సూర్య,వనపర్తి ప్రతినిధి:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం. నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.



## క్రికెట్ క్రీడాకారుల టీ షర్టు ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామంలో యు వి కన్సల్టెన్సీ, యు వి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, యువి హెల్పింగ్ హాండ్స్ సంస్థ పిఆర్ఓ ఎన్.రఘు యాదవ్ స్పాన్సర్ చేసిన ధర్మాపూర్ క్రికెట్ క్రీడాకారుల టీ షర్ట్లను గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బి. రాజు గౌడ్, ఉపసర్పంచ్ బోల యాదయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ధర్మాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కు గ్రామ యువత, పెద్దలు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ యూవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేయడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నక్క ఆంజనేయులు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి గోపాల్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు ఎం. విజయ కుమార్ గౌడ్, వార్డు మెంబర్లు టి. నారాయణ, చుక్క మల్లేష్, మంత్రి తిరుపతయ్య, లక్ష్మణ్ యాదవ్, ఎం. నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మాజీ కౌన్సిలర్ కిషోర్ చేరిక



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** హైద్రాబాద్ లోని తెలంగాణ భవన్ లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం ప్రేమ్ నగర్ కు చెందిన మాజీ కౌన్సిలర్ కిషోర్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ , మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈయనతో పాటు వివిధ పార్టీల నుండి కిరణ్, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, సుమన్, నర్సింహ, గఫర్, సమీర్, విష?, వినయ్, హైదర్, రాజు, అనిల్ మరియు తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందరరేగా కేటీఆర్ మాట్లాడుతూ పురపాలిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు. మహబూబ్ నగర్ పురపాలికలో మరోమారు గులాబీ జెండా ఎగారావేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ కేసి నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజు, మాజీ వైస్ చైర్మన్ తాటి గణేష్, మాజీ కౌన్సిలర్లు మూస నరేందర్, రామ్ లక్ష్మణ్, ప్రభాకర్, ఆంజనేయులు, అల్తాఫ్ హుస్సేన్, పూర?చందర్ మరియు తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్. ఆదర్శ్ సురభికి కలెక్టర్ ఛాంబర్‌లో టీజీహెచ్ఎంఏ వనపర్తి జిల్లా తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ (%ు+ఎహీూ%) అధ్యక్ష ,కార్యదర్శులు జి శ్రీనివాస్ రెడ్డి, బాణం విష?తో పాటు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జయ రాములు, ఎంఈఓ. జయశంకర్, ఎంఈఓ.వరలక్ష్మి,హెడ్మాస్టర్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ వరప్రసాద రావు, జిల్లా బాధ్యులు శాంతన్న, జిహెచ్ఎం.మల్లికార్జున, జిహెచ్ఎం.భాస్కర్, జిహెచ్ఎం.మద్దిలేటి, ఎంఈఓ, నరసింహ, హనుమంతు ఇతర ప్రధానోపాధ్యాయులు, డిఈవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అధికారులు



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :2026 ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) యాదయ్య మరియు ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకముగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్టాండింగ్, అదనపు స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సిల్ అధికారులకు సన్మానం



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ద్వారా స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సిల్ అధికారిగా మోహన్ గౌడ్,అదనపు స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సిల్ అధికారిగా.విజయ్ భాస్కర్ ను నియమించడం పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ వారిని హ ృదయ పూర్వకంగా అభినందించి, సన్మానం చేశారు.ఈ సందరరేగా డి. నారాయణ మాట్లాడుతూ వీరికి న్యాయరంగంలో విశేష అనుభవం, ప్రజాసేవ పట్ల నిబద్ధత ఉందని,కేంద్ర ప్రభుత్వ నిర?యం వనపర్తి జిల్లాకు గర్వకారణమన్నారు.వీరి సేవలు న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు,మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చురాములు, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు,మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న,ప్రధాన కార్యదర్శి దంతోజ్ నవీన్, యువ మోర్చా నాయకులు రాజు భాయ్, ఉపాధ్యక్షులు అంజి, ఎస్సీ మోర్చా,పట్టణ అధ్యక్షులు చాణిక్య తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీలో నూతన సంవత్సరం వేడుకలు



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం మూలమల గ్రామంలో గురువారం నూతన సంవత్సర సందరరేగా గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ ప్రముఖుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరంలో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగా రెడ్డి,ఉపసర్పంచ్ అశోక్ ,వార్డు మెంబర్లు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎలక్షన్లో భాగంగా డ్యూటీ నందు ఉత్తమ ప్రదర్శన కనపరిచిన పోలీసులకు ప్రశంశపత్రాలు అందజేత



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించి న? ఆరుగురు హోంగార్లకు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువారం అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు రాబోయే ఎలక్షన్లలో కూడా మంచి విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్ ఆరే రాఘవరావు ఆర్ఎస్ఐ గౌస్ పాషా టిఆర్ఎస్ వెంకటనారాయణ తోపాటు హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. ఆశీర్వాదం హెడ్ గార్డ్ 799 ఉప్పునుంతల పోలీస్ స్టేషన్, యం.లక్ష్మయ్యహెడ్ గార్డ్ అచ్చంపేట 877 షాఫియొద్దీన్ హెడ్ గార్డ్ 908, నరేందర్ కుమార్ హెడ్ గార్డ్67 ci ఆఫీస్ వెల్దండ, M. దేవుడు హెడ్ గార్డ్621 కొల్లాపూర్, S. చంద్ర శేఖర్ హెడ్ గార్డ్680 లను ఎస్పీ ప్రశంసించారు.

## భక్తులతో బుద్ధారం గండి



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయస్వామి లో గురువారం భక్తులతో రద్దీ పెరిగింది ఆంగ్లం కొత్త సంవత్సరం కావడంతో మండలంలోని చుట్టు గ్రామాల ప్రజలే కాకుండా జిల్లా కేంద్రం నుంచి భక్తులు ఎక్కువ మొత్తంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు గురువారం ఉదయం నుంచి భక్తుల తాకిడి ఏర్పడింది ఏర్పాటును ఈవో రామేశ్వర శర్మ జూనియర్ అసిస్టెంట్ నగేష్ లో చూశారు.

## మున్సిపల్ ఓటర్ ముసాయిదా జాబితా విడుదల



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు గురువారం రాబోయే మున్సిపల్ ఎన్నికల సందరరేగా పట్టణంలోని మునిసిపల్ పరిధిలో పది వార్డులు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసినట్లు కమిషనర్ శశిధర్ తెలిపారు. పదివాళ్ళ ఓటరు జాబితా ప్రదర్శనకు ఉంచినట్లు ఆయన తెలిపారు పట్టణవాసులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ ఓటు హక్కును చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప మండల మహా పడిపూజ





**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని యన్మన గండ్ల అయ్యప్ప గుట్ట పైన గురువారం అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మండల మహా పడిపూజ వైభవోపేతంగా జరిగింది. గుట్టపైన ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృత అభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పం గురుస్వాములు జంగయ్య, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో వేదపండితులు వేద, మంత్రోచరణల మధ్య, స్వామి వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు,భక్తులతో నిండిపోయింది. అనంతరం దేవస్థానంలో ఆధ్వర్యంలో స్వామి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## సమస్యలపై ఎస్పీ జానకికి బీజేపీ పిర్యాదు



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పట్టణంలోని పలు సమస్యల పైన జిల్లా ఎస్పీకి బీజేపీ జిల్లా నాయకులు వినతి పత్రం ఇచ్చారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రమేష్ కుమార్ ,కిరణ్ కుమార్,మాజీ కౌన్సిలర్లు అంజయ్య,రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం, పోతుల రాజేందర్ రెడ్డి ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ ఏర్పాటును రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి



**గోపాల్పేట సూర్య:** వనపర్తి జిల్లాలోని గొల్లపల్లి చీరకపల్లి గ్రామాల శివారులో రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ ఆ గ్రామాల రైతులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రాన్ని అందజేశారు నూతనంగా గొల్లపల్లి చీరకపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయ బోయే రిజర్వాయర్ ఎమ్మెల్యే ప్రతిపాదనను విరమించుకోవాలని రెండు గ్రామాల రైతులు డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలోని మాజీ సర్పంచి లు ప్రజాప్రతినిధులు గత ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి ఆ నిర?యాన్ని విరమించడం జరిగిందని తెలిపారు ఎదుల రిజర్వాయర్ నిర్మించడం ద్వారా దాదాపు 1200 ఎకరాల రైతులు భూములు కోల్పోయి ముంపుగురై నిరాశ్రయులుగా ఏర్పడిందని మళ్లీ అదే మండలంలో గొల్లపల్లి చీరకపల్లి గ్రామాలలో 100 ఎకరాల్లో భూసేకరణ ద్వారా నష్టం జరిగే పరిస్థితి ఉందని ఈ నిర?యాన్ని మార్చుకోవాలని రైతులు కోరారు గొల్లపల్లి చీరకపల్లి గేటు దగ్గర నిరసన కార్యక్రమాల కోసం వనపర్తి డిఎస్పి కి వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రమేష్ యాదవ్ సునీల్ దొడ్ల ఇంద్ర రాములు మాజీ ఉపసర్పంచి శేషయ్య అఖిలపక్ష నాయకులు తలారి కురుమయ్య గడ్డి గోవుల రాములు గడ్డి గోవుల మహేష్ విజయ్ మోహన్ జి బుడ్డయ్య జెట్టి రాములు జి కుర్మయ్య మల్లేష్ డి రాములు లక్ష్మణ్ క ృష? తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేవైఎం అధ్యక్షులు రవీందర్



**గండీడ్ మేజర్ న్యూస్:** కొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గండీడ్ మండలం బీజేవైఎం అధ్యక్షులు రవీందర్, బిజెపి వార్డు మెంబర్ శ్రీను, బిజెపి నాయకులు కటికె వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ నుంచి సంపల్లి పెంటయ్య తదితరులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేవైఎం అధ్యక్షులు రవీందర్ తో పాటు పార్టీలో చేరిన వారికి రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుంది అని అన్నారు.ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీలో చేరిన రవీందర్ మాట్లాడుతూ యువత రాజకీయంగా అభివ ృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని రానున్న రోజులలో బిజెపి నుంచి మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత,కొంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ రెడ్డి,రాములు,బాలకిష?య్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య, ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త ఏడాదిలో పోరాటాలను ఉధృతం చేయాలి : రమేష్



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** నూతన సంవత్సరంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలను ఉధ ృతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ పిలుపునిచ్చారు.గురువారం వనపర్తి సిపిఐ ఆఫీసులో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. నేతలు కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. విద్యార్థులకు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా రమేష్ మాట్లాడుతూ..జిల్లా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ ఉందన్నారు. ఈ ఏడాది బకాయిలు పూర్తిగా చెల్లించేందుకు పోరాడాలి అన్నారు.పాఠశాలలు కళాశాలలో టీచర్లు, అధ్యాపకులు, భవనాలు, ప్రయోగశాలల కొరత ఉందని తీర్చేందుకు ఉద్యమించాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల కొరతఉందని తీర్చాలన్నారు.వసతులు లేని అద్దె భవనాలలో సంక్షేమ హాస్టల్లో నిర్వహిస్తున్నారని, స్నానాల గదులు మరుగుదొడ్లు, సరైన నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని పరిష్కారానికి ఒత్తిడి పెంచాలన్నారు. అన్ని హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు సకాలంలో చెల్లించేందుకు క ృషి చేయాలన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులను పెంచేందుకు పోరాడాలని నూతన సంవత్సరంలో ఏఐఎస్ఎఫ్ దీక్ష తీసుకోవాలని కోరారు. చదువుతోపాటు సమస్యలపై పోరాడేందుకు విద్యార్థుల్లో చైతన్యం నింపాలన్నారు. ఎస్ఎఫ్ఐ డబ్ల్యు నాయకురాలు శిరీష, జ్యోతి, రూప ఏఐఎస్ఎఫ్ నేతలు విజయ్, ప్రకాష్, ఇమ్రాన్, లావణ్య, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి పరిష్కారమే లక్ష్యంగా కృషి



**కోడేరు, సూర్యన్యూస్ :** నూతన సంవత్సర శుభసందరరేగా ప్రజా సంక్షేమానికి మరో చారిత్రక అడుగు పడింది. ఎర్రనబావితాండ మరియు వడ్యా తండాలలో తరతరాలుగా ప్రజలను వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం ద్వారా ఈ తాగునీటి పథకానికి అధికారికంగా మంజూరు లభించి, గురువారం సర్పంచ్ చంద్రకళ రాజు నాయక్ భూమి పూజ నిర్వహించారు. ఈ అభివ ృద్ధి పనులకు ప్రధానంగా క ృషి చేసిన గ్రామ సర్పంచ్ చంద్రకళ రాజు నాయక్ క ృషి పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ బాలక ృష? నాయక్, వార్డు మెంబర్లు శ్రీనునాయక్, శాంతమ్మ, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్య నాయక్, లక్ష్మణ్ నాయక్, దేవు నాయక్, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయండి

### - జిల్లా విద్యాధికారి గోవింద రాజులు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి గోవింద రాజులు కోరారు. ఈ ప్రదర్శనలు రెండు రోజుల పాటు నారాయణపేట మండలం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో నిర్వహించబడుతుందనీ తెలిపారు. మన విద్యార్థుల ఆలోచనలు, వారి చిన్న చిన్న ప్రయోగాలు, వారి కళ్లలో మెరిసే ఆశ ఇవన్నీ ఒకే వేదికపై కనిపించే ఈ ప్రదర్శన విద్యా రంగంలో ఒక విశేష ఘట్టంగా నిలవనుందన్నారు. విద్యార్థుల ప్రతిభను సమాజానికి చేరవేసేలా ఈ కార్యక్రమానికి మీ మీడియా సహకారం ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు మీరు హాజరై, కార్యక్రమ విశేషాలను ప్రజలకు చేరవేస్తూ, విద్యార్థులను ప్రోత్సహించే ఈ ప్రయత్నానికి జర్నలిస్టులు విలువైన సహకారాన్ని అందించవలసిందిగా కోరారు. మీ సహకారంతో ఈ కార్యక్రమం మరింత విస్తృతంగా, ప్రభావవంతంగా ప్రజల్లోకి చేరుతుందని విశ్వసిస్తున్నామన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## డిపిఆర్ఓ కార్యాలయంలో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్ :** నారాయణపేట జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను డిపిఆర్ఓఎం. ఎ రషీద్ జర్నలిస్టులతో కలిసి జరుపుకున్నారు. టి యు డబ్ల్యూ జే ఎచ్143 యూనియన్ తరపున జిల్లా డి పి ఆర్ ఓ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేదారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి విలేకరులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ వారధి నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంత రాం, యూనియన్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడి యా అధ్యక్షుడు రాజశేఖర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విష్ణువర్ధన్, ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సర్గం, అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంబాదాస్, సంతోష్, అర్షద్, శ్రీనివాస్, కృష, మధు, నర్సింహ, రఫీ, లక్ష్మీకాంత్, తాహిర్, నవాజ్, అజర్ పాల్గొన్నారు.

# కొత్త ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలి

### - డీఈఓ ఏ. రమేష్ కుమార్

**కల్వకుర్తి సూర్యన్యూస్:** నూతన సంవత్సరంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సృజనాత్మకతను పెంపొందించుకొని, కొత్త విషయాలు నేర్చుకోవాలని తెలిపారు. కష్టపడే తత్వం, క్రమశిక్షణ ఉంటేనే లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సర్వతోముఖాభివృద్ధి సాధించాలని విద్యార్థినిలకు డిఇఓ పిలుపునిచ్చారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ రమేష్ కుమార్ సందర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా కేజీబీవీ విద్యార్థినిలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, బాలికలు కష్టపడే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని, సమయాన్ని వృథా చేయకుండా రానున్న ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. నూతన సంవత్సరం తొలి రోజు నుంచే కొత్త ఆలోచనలకు నాంది పలకాలని విద్యార్థినిలను ప్రోత్సహించారు. అంతకుముందు పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. అలాగే నాగర్‌కర్నూల్ పట్టణంలో కొనసాగుతున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఇక్కడికి తరలించేందుకు అవసరమైన గదులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట మండల విద్యాధికారి శంకర్ నాయక్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.





# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

### - జిల్లాలో జనవరి 1 నుంచి రహదారి భద్రతా మాసోత్సవాలు

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని తన చాంబర్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డుభద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని, జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. రవాణా శాఖ సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదు, రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదు, అతివేగం నివారించాలన్నారు. జిల్లాలో ఫిట్నెస్ లేని వాహనాలపై, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే చోదకులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్టీవోను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించే విధంగా అధికారులు సమిష్టిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు సహా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి చిన్న బాలు, రవాణా అధికారి కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అందరం దినదినాభివృద్ధితో ముందుకు సాగాలి

### - వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** 2026 వ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో అనుకున్నది సాధిస్తూ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆకాంక్షించారు. నూతన సంవత్సర సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారిని గురువారం దర్శించుకున్నారు. గత సంవత్సర తీపి జ్ఞాపకాలను, చేదు అనుభవాలను, కొత్త పరిచయాలను క్రూఢీకరించుకుని ప్రతి ఒక్కరు నూతనోత్సాహంతో ముందుకు సాగాలన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757